ప్రజాశక్తి

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

# యూరియా అరకొర

- పిఎసిఎస్‌ల వద్ద రైతుల పాట్లు
- బ్లాక్ మార్కెట్లో లభ్యం
- రూ.400 ధరకు విక్రయాలు

**ప్రజాశక్తి - మైలవరం :** యూరియా కొనబోతే కొరివిలా తయారైంది రైతుల పరిస్థితి. వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ఎరువుల కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. అయితే ఆదిలోనే హంస పాదు ఎదురైనట్లు ప్రారంభంలోనే యూరియా రూపంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా యూరియాకు కొరత ఏర్పడింది. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంపై ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో ప్రైవేటు వ్యాపారులు కృత్రిమ కొరత సష్టించి అందినకాడికి దండుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మరోవైపు బ్లాక్‌లో అధిక ధరలకు యూరియాను కొనలేక రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏ పంటకైనా మొక్క ఎదుగుదలకు యూరియా తప్పని పరిస్థితి. ఒకపక్క అధికారులు యూరియా కొరత లేదని చెబుతున్నా రైతులకు మాత్రం అందని ద్రాక్ష గానే ఉంది.

**సహకార సంఘాల ద్వారా**

ప్రభుత్వం రైతులకు తక్కువ ధరలకు యూరియాను అందించాలనే ఉద్దేశంతో సహకార సంఘాల (పిఏసిఎస్) ద్వారా సరఫరా చేస్తోంది. యూరియా 45 కిలోల కట్ట ప్రభుత్వ ధర రూ.266.60గా ఉంది. అయితే ప్రభుత్వం సొసైటీలకు సరిపడా యూరియాను సరఫరా చేయటంలో విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని ఆసరాగా తీసుకున్న కొంతమంది ప్రైవేట్ వ్యాపారులు, డీలర్లు కత్రిమ కొరత సష్టించి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కట్టను రూ.350 నుంచి రూ.400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. కొంతమంది అవసరం లేకున్నా ఎక్కువగా నిల్వ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కువ ధరకు కొనలేక, సకాలంలో పంటకు (మిగతా 2లో)

మైలవరం మండలం చంద్రగూడెంలో సాగవుతున్న పత్తి చేను

## అధిక ధరలకు విక్రయం

**వేమిరెడ్డి సుబ్బారెడ్డి, కౌలు రైతు, మంగాపురం**

యూరియా దొరకటం లేదు. కొన్నిచోట్ల దొరికినా రూ.350 పైగానే అమ్ముతున్నారు. ప్రస్తుతం రైతు వేసిన ప్రతి పంటకు మొక్క ఎదుగుదలకు యూరియా తప్పనిసరి. నేను కౌలుకు 20 ఎకరాలు సాగుచేస్తున్నాను. నాకు యూరియా కావాల్సి ఉంది. సొసైటీలో యూరియా దొరకటం లేదు. మరోచోటకు వెళ్లి తెచ్చుకోవాలంటే అధిక ధరతోపాటు రవాణా చార్జీలు కూడా పెరిగాయి. రైతులకు అందేవిధంగా కొరత లేకుండా చూడాలి. అదునులో ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము.

## సరఫరాలో ప్రభుత్వం విఫలం

**పివి ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఎన్టీఆర్ జిల్లాకు సుమారు 30 వేల టన్నుల యూరియా కావాల్సి ఉంది. యూరియా తీసుకుంటే నానో యూరియా కూడా తీసుకోవాలని రైతులకు అంటకడుతున్నారు. ఇది ఎంతవరకు సబబు. కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ రైతులపై చిన్న చూపు చూస్తున్నారు. సొసైటీల ద్వారా రైతులకు కొరత లేకుండా యూరియాను అందించాలి. అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి.

## యూరియా కొరత లేదు

**శ్రీనివాస్, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం డివిజన్**

మైలవరం డివిజన్ పరిధిలో యూరియా కొరత లేదు. సొసైటీల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నాము. ప్రైవేట్ షాపుల్లో యూరియాను అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం. ప్రతి షాపు వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ఉంచాము. రైతులు ఇబ్బందులు పడుతున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలి. అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

# ఉచిత బస్సు మాకేదీ?

## తెలంగాణా సరిహద్దు గ్రామాల ప్రజల ఆవేదన

**ప్రజాశక్తి - తిరువూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం తిరువూరు నియోజకవర్గ మహిళలకు పూర్తి స్థాయిలో అందడం లేదు. ఏపీఎస్ ఆర్టీసీ తిరువూరు డిపో నుండి సరిహద్దు తెలంగాణా రాష్టం, మధిర వరకు నడిపే బస్సులలో ప్రయాణించే ఆంధ్రా మహిళలకు ఈపథకం వర్తించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరువూరు నుండి రోజుకు 20 ట్రిప్పుల వరకు మధిర బస్సులు నడుస్తున్నాయి. రాష్ట్ర సరిహద్దు మధిర కావడంతో అంతర్రాష్ట్ర సర్వీసులుగా పరిగణించడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. తిరువూరు నుండి వయా గంపలగూడెం మీదగా మధిర 38 కిలో మీటర్లు ఉండగా వయా తునికిపాడు మీదగా 43 కిలో మీటర్లు ఉంది. ఈ రెండు రూటల్లో సుమారు 35 కిలో మీటర్ల మేర ఆంధ్రా గ్రామాలు ఉన్నాయి. నిత్యం ఆంధ్రా గ్రామాల ప్రజలు బస్సుల్లో ప్రయాణం కొనసాగిస్తున్నారు. మధిర డిపో బస్సులు తిరువూరు ప్రాంతానికిరావు. తిరువూరు బస్సులే ప్రయాణికులను వారివారి గమ్యాలకు చేరుస్తున్నాయి. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం ఈనెల 15 నుండి అమలు చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేసిన నారీ మణులు మధిర రూట్లలో ఉచితం లేదని చెప్పటంతో నిరాశ చెందాల్సిన పరిస్థితి వచ్చింది. సరిహద్దు గ్రామాల వరకు ఉచిత సౌకర్యం కల్పించి తెలంగాణ గ్రామాలకు వెళ్లే వారికి టికెట్ తీసుకోవచ్చు కదా అని పలువురు మహిళలు ప్రశ్నిస్తున్నారు. మరో పక్క విజయవాడ నుండి వయా తిరువూరు మీదగా భద్రాచలం వెళ్లే ఆంధ్రా బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం లేదు. విజయవాడ నుండి 100 కిలోమీటర్ల వరకు తిరువూరు ఉంది. ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, చీమలపాడు, కంభంపాడు, తిరువూరు వరకు ప్రయాణీకులతో నిత్యం బస్సులు రద్దీగా ఉంటాయి. అటువంటి రూట్లలో కూడా అంతర రాష్ట్ర సర్వీసుల పేరుతో ప్రభుత్వం ఉచిత ప్రయాణం చెల్లదని, టికెట్ తీసుకోవాలని నిబంధన విధించింది. ఇది మహిళలకు శాపంగా మారింది. ఇదే పరిస్థితి విజయవాడ నుండి వయా జగ్గయ్యపేట మీదగా తెలంగాణ వెళ్లే అంతర రాష్ట్ర సర్వీసులలో కూడా ఉంది.

**అంతర రాష్ట్ర సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తింప చేయాలి : సిపిఎం**

అంతరరాష్ట్ర సర్వీసులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపచేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతాలకు వెళ్లేది ఆంధ్రా డిపో బస్సులేనని, కాబట్టి ఆంధ్రా గ్రామాల వరకు ఉచితం చేసి అక్కడ నుండి తెలంగాణ గ్రామాలకు వెళ్లే మహిళలకు టికెట్ తీసుకోవాలని ఆయన కోరారు.

**మహిళలను మోసం చేయడమే : ఐద్వా**

ఉచిత బస్సు ప్రయాణం ఆంధ్రాలో ఎక్కడికైనా వెళ్ల వచ్చని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా నాయకురాలు ఎస్.కుమారి విమర్శించారు. అంతర రాష్ట్ర సర్వీసు పేరుతో ఆంధ్రా గ్రామాలకు వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణం చెల్లదని చెప్పటం మహిళలను వంచించడమే అవుతుందని మండిపడ్డారు. అంతర రాష్ట్ర సర్వీసుల్లో కూడా వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని కోరారు. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బస్సులో ఉచిత టికెట్ తీసుకుని ప్రయాణిస్తున్న మంత్రి ఎస్.సవిత

## ఉచిత ప్రయాణంతో మహిళల్లో ఆనందం : మంత్రి సవిత

**బస్సులో విజయవాడ నుండి ఉండవల్లి వరకు ప్రయాణం**

**ప్రజాశక్తి - విజయవాడ :** స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో ఆమె బుధవారం స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ బస్టేషన్ నుంచి అమరావతి వెళ్లే బస్సులో ఉండవల్లి వరకు మంత్రి ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో ప్రభుత్వ పథకాలు, స్త్రీశక్తి పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా ప్రయాణీకులతో సెల్ఫీ దిగారు. ఈసందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేల వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతుందన్నారు.

# కొనసాగుతున్న వరద ఉధృతి

- ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 4,64,064 క్యూసెక్కులు
- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధతి కొనసాగుతోంది. భారీగా వరద ప్రవాహం వస్తున్న క్రమంలో మొదటి ప్రమాద హెచ్చరికను ఇరిగేషన్ అధికారులు కొనసాగిస్తున్నారు. ఎగువ రాష్ట్రాల జలాశయాలు నిండుకుండలా మారిన క్రమంలో ఆనకట్టల నీటిమట్టం మించి ప్రవహిస్తున్న వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల ప్రాజెక్టు గేట్లను ఎత్తి వరద ప్రవాహాన్ని ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. దీనికితోడు ఎన్టీఆర్ జిల్లాలోని వాగులు, వంకలు పొంగి కష్ణా నదిలో కలుస్తుండడంతో ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం భారీగా చేరుతుంది. ఆదివారం నుంచి వరద ప్రవాహం క్రమేపీ పెరిగి మంగళవారం రాత్రికి సుమారు 4.92 లక్షల క్యూసెక్కుల దరిదాపుకు చేరింది. కాగా బుధవారం మధ్యాహ్నం నుంచి క్రమంగా వరద తగ్గుముఖం పడుతూ వస్తోంది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి బ్యారేజీ వద్ద 13.1 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 4 లక్షల 64 వేల 064 క్యూసెక్కులుగా ఉంది. దీంతో బ్యారేజి 69 గేట్లను ఎత్తి 4,56,400 క్యూసెక్కుల వరద ప్రవాహన్ని సముద్రంలోకి విడుదల చేశారు. అలాగే కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 5,654 క్యూసెక్కులు, పశ్చిమ ప్రధాన కాల్వకు 2,010 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా తూర్పు, పశ్చిమ ప్రధాన (మిగతా 2లో)

## ఎనికేపాడులో ఆర్‌టిహెచ్‌ఐ స్పోక్ ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా విజయవాడ ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎనికేపాడు ఆర్‌టీఐహెచ్ స్పోక్ కార్యాలయం నుంచి కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వంశీ ఆదిత్య (మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్), విట్ - అమరావతి డైరెక్టర్ జి.సోమశేఖర్, కె.రాజశేఖర్ (సీఈవో, హ్యాచ్‌ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ, ఏపీ), కె.లలిత ప్రసాద్ (సీఎఫ్‌వో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్), ఔత్సాహక పారిశ్రామికవేత్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు ఆర్‌టిఐహెచ్ స్పోక్ పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వార్ప్ డ్రోన్స్ స్కాన్ క్యూర్, క్యూ ప్రకతి, కిసాన్ కనెక్ట్, వా బ్రెయిన్, విన్‌స్పైర్, ది 99 కమ్యూనిటీ, డెమోక్రిటో, బుక్ మై సర్వీస్ వంటి 22 స్టార్టప్‌ల స్టాళ్లను ఏర్పాటు చేశారు. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ గ్రామీణ తహసీల్దార్ బి.సుగుణ పాల్గొన్నారు.

### మొదటిపేజీ తరువాయి

## యూరియా అరకొర

యూరియా వేయలేక రైతన్న కలవర పడుతున్నాడు.

**ఈ పంటలకు యూరియా తప్పనిసరి**

మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో 20 వేల ఎకరాల్లో వరి, 22 వేల ఎకరాల్లో పత్తి, 3 వేల ఎకరాల్లో మినుము, 2 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను రైతులు సాగుచేస్తున్నారు. ఈపంటలే కాకుండా వేరుశెనగ, చెరకు, జొన్న, కంది, మిరప తదితర పంటలతోపాటు కూరగాయ పంటలైన బెండ, వంగ, బీర మొదలైన పంటలను కూడా పండిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని రకాల పంటలు కలిపి సుమారుగా 50 వేల ఎకరాలకుపైగానే రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంటలకు యూరియా తప్పనిసరి. దమ్ము చేయటం దగ్గర నుంచి కలుపు తీసే వరకు, మొక్క ఎదుగుదలకు ఎకరానికి 2 యూరియా కట్టలు పడతాయని రైతు వజ్రాల వెంకటరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలు కలిపి లక్ష యూరియా కట్టలకుపైగానే అవసరం ఉంటుంది. దీనికి సరిపడా అధికారులు సరఫరా చేయకపోవడంతో యూరియా కోసం ప్రైవేట్ వ్యాపారస్తులను రైతులు ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో ఒక్కో యూరియా కట్టను ప్రైవేటు వ్యాపారులు రూ.350 నుంచి 400 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. అయితే గత 20 రోజులుగా రైతులకు యూరియా దొరకని పరిస్థితి నెలకొంది. సకాలంలో పంటలకు యూరియా అందించకపోతే పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు.

**తక్కువ మొత్తంలో సరఫరా....**

మైలవరం నియోజకవర్గంలోని 4 మండలాల్లోని రైతులకు లక్ష యూరియా కట్టలకుపైగానే సరఫరా చేయాల్సి ఉంది. అయితే అందుకు సరిపడా సరఫరా చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఎంత యూరియాను సరఫరా చేశారని వ్యవసాయ శాఖ అధికారులను వివరాలు అడగగా, అధికారులు సమాధానం చెప్పలేక దాటవేస్తున్నారు. ఓవైపు అధికారులు యూరియా కొరత లేదని చెబుతున్నా ప్రభుత్వం రైతులకు కావాల్సినంతగా యూరియాను తక్కువ ధరకు అందించలేక పోతోంది. దీనిని ఆసరాగా తీసుకున్న కొంతమంది డీలర్లు ప్రైవేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కవుతున్నారు. డీలర్లే కొంత ఎక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముతున్నారు. మళ్లీ ప్రైవేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ ధర ప్రకారం అమ్మాలంటే గిట్టుబాటు కాదని రూ.350 రూపాయలకు పైగానే వసూలు చేస్తున్నారు. అధికారుల అజమాయిషీ లేకపోవడంతో డీలర్లు, వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కొనసాగుతున్న వరద ఉధృతి

కాల్వలకు 7,664 క్యూసెక్కుల జలాలను సాగు, తాగు నిమిత్తం విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు తెలియజేశారు. కష్ణా నది పరీవాహక ప్రాంతం లో భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో నది కరకట్ట ప్రాంతంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. విజయవాడ నదీ స్నాన ఘాట్ల వద్ద పోలీసుల హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు.

---

**మహారాజశ్రీ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి**
**First Appeal No. 235/2025**

బిట్వీన్ :
1) పమిడిమర్రి వెంకట సాంబశివరావు
2) పమిడిమర్రి విజయలక్ష్మి
.... అప్పిలెంట్స్ / పిటీషనర్స్
మరియు
1) పమిడిమర్రి రాంబాబు మరియు ఇతరులు 9మంది
.... రెస్పాండెంట్స్

**To,**
**R5 :** పరుచూరి ఉమా సాంబశివరావు, S/o వెంకటరత్నం, 72 సం॥లు, C/o పాపులర్ షూ మార్టు, డోర్ నెం. 27-16-35, బీసెంట్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
**R9 :** విభూధి ముకేష్, S/o Late శ్రీనివాస్, 29 సం॥లు, స్వర్ణా హైట్స్, రామాటాకీస్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ-3.
**R10 :** తణుకు ప్రవల్లిక, W/o శ్రీహర్ష, 31 సం॥లు, స్వర్ణా హైట్స్, రామాటాకీస్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ-3.
.... రెస్పాండెంట్స్ 5, 9, 10

పై నెంబరు ఫస్ట్ అప్పీలు నెం. 235/2025 నందు శ్రీ కోర్టువారు 5, 9, 10 ప్రతివాదులైన మీకు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపమని ది. 4-8-2025వ తేదీన ఆర్డర్ పాస్ చేసి ది. 28-8-2025నకు వాయిదా వేసివున్నారు. మీరు ది. 28-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరుగానీ లేదా మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
వాయిదాతేది : 28-8-2025

విజయవాడ.
ది.20-8-2025

**వై.వి.సీతారామశర్మ,**
**న్యాయవాది,**
**ఇంటి నెం. 33-26-17,**
**కస్తూరిబాయిపేట, విజయవాడ-10.**

---

**IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): AT VIJAYAWADA**
**O.S.No.2410/2022**

Between:
Ghantasala Rambabu ... Plaintiff
And
Kona Srilatha and others .... Defendants

**Address:**
**Defendant No.2:**
Kona Sowjanya, D/o (late) Kona Ramu,
Resident of D.No. 16-5,
Sri Venkateswara Old Gunnis Merchants,
Beside Travelers Bungalow,
Kankipadu, Krishna District.

పై నెంబర్ దావాలోని రెండోవ, ప్రతివాధి కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యునారు. కావున సదరు రెండోవ ప్రతివాది అయిన కోనా సౌజన్య, ది. 03.09.2025 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకిల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 03.09.2025

**T.BHAIRRAJU, ADVOCATE,**
**Flat No.GF-1, MAK Grandeur,**
**Brahmaiahpantulu Street,**
**Satyanarayanapuram,**
**Vijayawada-520011.**
**Ph.No.9848263285**

---

**IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): AT VIJAYAWADA**
**I.A.No.829/2022 IN O.S. No. 2410/2022**

Between
Ghantasala Rambabu ..... Plaintiff
And
Kona Srilatha & Others .... Defendants

**Address:**
**Respondent No.2/ Defendant No.2:**
Kona Sowjanya, D/o. (late) Kona Ramu,
Properties, residing at D.No.16-5,
Sri Venkateswara Old Gunnis Merchants,
Beside Travelers Bungalow,
Kankipadu, Krishna District.

పై నెంబర్ దావాలోని రెండోవ ప్రతివాధి కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యునారు. కావున సదరు రెండోవ ప్రతివాది అయిన కోనా సౌజన్య, ది. 03.09.2025 వ తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకిల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 03.09.2025

**T.BHAIRRAJU, ADVOCATE,**
**Flat No.GF-1, MAK Grandeur,**
**Brahmaiahpantulu Street,**
**Satyanarayanapuram,**
**Vijayawada-520011.**
**Ph.No.9848263285**

---

**NOTICE**
**BEFORE THE DISTRICT CONSUMER REDRESSAL FORUM: KRISHNA DISTRICT AT VIJAYAWADA**
**P.P.NO: 15 / 2025**
**IN**
**C.C.No: 125 / 2024**

Between:
Mittinti.Chandra Sekhar ...Complainant
AND
M/s. Consulting Rooms Pvt Ltd
and Another .... Opposite Parties

**To:**
**Respondent No-2.**
M/s. Jeeves Consumer Services Pvt Ltd, The Authorized MARKQ Servicing Centre by Flipkart, Office situated at D.No-32-2-6, Anjamma Street, Beside ACT Broad Band Office, Mogulrajapuram, Vijayawada-520 010.

The petitioner filed the above execution petition against you and you are hereby summoned to appear before the Forum on the 18 day of September, 2025 at 10.30 clock in the forenoon upon which you intend to rely in support of defense and failing which exparte orders will be passed.

(By Order of the Forum)

Vijayawada
Dt: 17-08-2025

**E.S.Prasad**
**E.Subhadra**
**Advocates,**
**Vijayawada-2.**
**Ph: 98481-63866**

---

**IN THE COURT OF THE AP.CO-OPERATIVE TRIBUNAL AT :: VIJAYAWADA**
**O.P. 48 OF 2024.**

Between:
Peoples Mutually Aided Co-operative credit Society Limited., represented by it's authorised signatory
Uppalapati B.V.S.S.Reddy.
.....PETITIONER
AND
Pilla Pavan Kumar and others
..RESPONDENTS.

**To**
**R-6-** Miriyala Pravalika,
D/o Late Venkata Krishna Kishore,
**R-7,** Miriyala Venkata Pavan Kalyan, Son of Venkata Krishna Kishore,
Both are residents of D.No.21-10/5-64, Srinivasa Nilayam, 3rd line, Teachers Colony, Srinagar Colony, Satyanarayana puram, Mutyalampadu, Vijayawada.

You are hereby informed that in the above petition, you have to appear before the above Honourable Court, on 25-08-2025, at 10.30 a.m. either in person or through your advocate. Incase of your non appearance before the above Honourable Court, the matter will be adjudicated in your absence.

"By Order of the Court".
Hearing Date : 25-08-2025.

VIJAYAWADA,
Dt.12-08-2025.

**U.R.P.SRINIVAS, Adovcate,**
**F-1, Ankur Towers,**
**Seshadri Sastry Street,**
**Governorpet, Vijayawada-2.**

---

**మహారాజశ్రీ 3వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ**
**ఓ.యస్.నెం. 40/2025**

Between
Peddi Ramesh .... Plaintiff
AND
Bavesh Solanki and another
.... Defendants 1&2

**To,**
**Defendant No.1 :**
Bavesh Solanki, S/o Santilal Solanki, R/o D.No. 11-10-27, Ammisetty vari Street, Kothapeta, Vijayawada- 520001.

పై నెంబర్ దావాలో వాది మీ మీద రిజిష్టర్ సేల్ డీడ్ (రిజిష్టర్డ్ సేల్ క్యాన్సిలేషన్) కొరకు దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో ప్రతివాది నెం.1 హాజరు నిమిత్తం ది. 12-9-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరయి వారి అభ్యంతరములు తెలియజేయవలెను. లేనియెడల ప్రతివాది నెం.1 పై పరోక్షంగా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 12.09.2025 ఇట్లు

**Gogusetty Venkateswara Rao,**
**G.K. Jaya Krishna,**
**M.V. Rama Krishna,**
**Advocates, Vijayawada.**
**Ph : 9849733533.**

---

**ప్రకటన**
**మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు**
**ఓ.యస్.నెం. 2191/2021**

బిట్వీన్:
నందేటి విజయ ప్రేమ్‌కుమార్ .... వాది
అండ్
1) ఉమ్మడిశెట్టి నాగేంద్రరావు
2) గుంటుపల్లి నరేంద్ర
3) సాహు రాంబాబు
4) కమీషనర్, విఎంసి, విజయవాడ ... ప్రతివాదులు

**టు**
**డి3 :** సాహు రాంబాబు, డోర్‌నెం.42-9-12, బ్లాక్ నెం.31, రైతుబజారు ఎదురుగా, డాబాకొట్లు సెంటర్, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ-15.

పై నెంబరు దావా ఓ.యస్.నెం.2191/2021 నందు 3వ ప్రతివాది అయిన మీరు పై కోర్టువారి ఎదుట హాజరు నిమిత్తం ది. 04-09-2025వ తేదీనాడు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపనలు వున్న యెడల తెలుపుకొన వలెను. లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 04-09-2025

ఇట్లు
**పాల్ పైడిముక్కల,**
**ఎం.కిషోర్,**
**కె.ఎన్.రాజు**
**ఎస్‌కె.అహ్మద్,**
**పి.కల్పన,**
**న్యాయవాదులు,**
**గాంధీనగర్, విజయవాడ-3.**
**సెల్ నెం : 9989085279**

---

**మహారాజశ్రీ 3వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ**
**ఐ.ఎ. నెం. 42/2025 ఇన్ ఓ.యస్.నెం. 40/2025**

Between
Peddi Ramesh ....Petitioner/ Plaintiff
AND
Bavesh Solanki and another
.... Respondents / Defendants 1&2

**To,**
**Respondent /Defendant No.1 :**
Bavesh Solanki, S/o Santilal Solanki, R/o D.No. 11-10-27, Ammisetty vari Street, Kothapeta, Vijayawada- 520001.

పై నెంబర్ దావాలో వాది మీ మీద రిజిష్టర్ సేల్ డీడ్ (రిజిష్టర్డ్ సేల్ క్యాన్సిలేషన్) కొరకు దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో రెస్పాండెంట్ / ప్రతివాది నెం.1 హాజరు నిమిత్తం ది. 12-9-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరయి వారి అభ్యంతరములు తెలియజేయవలెను. లేనియెడల రెస్పాండెంట్ / ప్రతివాది నెం.1 పై పరోక్షంగా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 12.09.2025

ఇట్లు
**Gogusetty Venkateswara Rao,**
**G.K. Jaya Krishna,**
**M.V. Rama Krishna,**
**Advocates, Vijayawada.**
**Ph : 9849733533.**

---

**ప్రకటన**

నా క్లయింటు అయినా జీ.వీ.యస్ రెసిడెన్సీ, ఇందిరా నాయక్ నగర్, రాజా శ్రీబార్ వెనుక, అజిత్ సింగ్ నగర్, విజయవాడ కాపురస్తులు దమ్మాల వెంకట శివ ప్రసాద్, తండ్రి: లేటు (సుబ్బారావు) గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... డోర్ నెం:43-106/1-45 డి, వశిష్ట ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం:304,4వ ఫ్లోర్, 7వ లైన్, తోట వారి వీధి, అజిత్ సింగ్ నగర్, విజయవాడ కాపురస్తులు అనుమాలశెట్టి భీమరావు (లేటు) గారి కుమారుడు అనుమాలశెట్టి శ్రీనివాస్ అలియాస్ శ్రీనివాసులు గారున్నూ వారి తల్లి గారైన, అనుమాలశెట్టి సుభాషిణి దేవి (లేటు) గారున్నూ కలసి జాయింట్‌గా ది:01-12-2016 వ తేదీన హైదరాబాద్ కాపరస్తులు మంతెన నాగరాజు గారి తాలూకా స్థిరాస్తిని క్రయం పొంది వారి పేర్లతో విక్రయ దస్తవేజును వ్రాయించుకొని సదరు దస్తావేజును విజయవాడ జిల్లా రిజిస్టర్ ఆఫీసులో ఒకటవ పుస్తకం దస్తవేజు నెం.11939/2016 రుగా రిజిస్టర్ చేయించుకున్న విక్రయ దస్తావేజు రీత్య సర్వ హక్కులతో జాయింట్ గా సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని, మా క్లయింటు క్రయము పొందుటకు ఏర్పాటు చేసుకొని కొంత సొమ్మును బయానాగా చెల్లించి విక్రయ ఖరారు అగ్రిమెంట్ పొందియున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనను, ఏ విధమైన అభ్యంతరములు, క్లయిమ్లు, తన కాలు, బాగలబ్ధి తగాదాలు, కోర్టు డిక్రీలు, పాసేజి రైట్స్, వ్యవహారములు మరియు ఏ విధమైన లావాదేవీలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులు లోగా తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని మా అడ్రస్సు కు పంపగలరు. గడువు లోపు ఏ విధమైన అభ్యంతరము రాని యెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాదమైన ఆస్తిగా భావించి మా క్లయింటు పేరును గాని, వారు కోరిన వారి పేరున గాని రిజిస్ట్రేషన్ పొందగలరు. గడువు తర్వాత వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటు ను గాని షెడ్యూలు ఆస్తిని గాని బైండు చేయజాలవు.

**షెడ్యూలు:-**

**ఎ-షెడ్యూలు:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ జిల్లా రిజిస్టర్ వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లోని విజయవాడ విలేజ్ పోర్షన్, నందమూరి నగర్ సమీపంలో గల ఆస్తికి ఆర్.యస్.నం:18/4 రు దాఖలా చ.గ.871-5 లు స్థిరాస్తికి హద్దులు:-
తూర్పు:ఆ.33-0 లు వెడల్పు గల రోడ్డు,
దక్షిణం: ఘంటసాల రంగనాయకమ్మ గారి ఆస్తి,
పడమర:ఆ.33-0 లు వెడల్పు గల రోడ్డు,
ఉత్తరం: మోహన్ రావు గారి ఆస్తి.

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.871-5 లు లేక చ.మీ.728-68 రైలు స్థిరాస్తి స్థలములు అనిర్దిష్టపు జాయింట్ హక్కులు గల చ.గ.43-0 లు లేక చ.మీ.35-95ర్లు స్థిరాస్తి స్థలమున్నూ...

**బి-షెడ్యూలు:** పై ఎ-షెడ్యూలు నంబర్ల దాఖలా మొత్తం స్థలములో నిర్మించిన వశిష్ట ఎన్ క్లేవ్ అను పేరుగల అపార్ట్మెంటు లోని మూడవ ఫ్లోర్ (పడమర ఫేస్)ప్లాట్ నెం:304 రు గల ప్లాట్ కట్టడములకు హద్దులు:-
తూర్పు: ఓపెన్ టు స్కై,
దక్షిణం: ఓపెన్ టు స్కై,
పడమర: కారడార్ మరియు ప్లాట్ నెం.301రు,
ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు ప్లాట్ నెం.303రు.

ఈ నాలుగు హద్దుల మధ్య చ.అ.924-0 లు ప్లింతేరియా గల డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కట్టడములున్నూ, చ.అ.230-0 లు కామన్ ఏరియాతో సహాయున్నూ, చ.అ.100-0 లు కారు పార్కింగ్ ఏరియాతో సహాఅందలి సర్వమున్నూ.

తేదీ:
18/08/2025 ఇట్లు

**కె. రవీంద్రనాథ్ ఠాగూర్, బీకాం.ఎల్.ఎల్.బి**
**అడ్వకేట్, గాంధీనగర్, విజయవాడ-520003**

# సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన : ఎస్‌పి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** డ్రోన్లు, సిసిటివి కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన మరియు నేర నియంత్రణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి పండగలను దష్టిలో ఉంచుకొని దానికి తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి మతసామరస్యానికి భంగం కలిగేలా ఏ ఒక్కరూ ప్రవర్తించకుండా చూడాలని, వినాయక విగ్రహ ప్రతిష్ట, ఊరేగింపు, నిమజ్జనం సమయాల్లో ముందస్తు చర్యలు చేపట్టి ప్రశాంత

మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

వాతావరణంలో భక్తిశ్రద్ధల నడుమ పండుగ జరుపుకునేలా చూడాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాలు యొక్క వినియోగం మరింత పెంచుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, ఆకతాయిలు వేధింపులకు పాల్పడిన ,ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటిని కనపడని డేగ కన్నుతో పసిగడుతూ, వారిపై కేసులు నమోదు చేసి వాటిని అరికట్టాలన్నారు.రహదారి ప్రమాదం జరిగిన, హత్య కేసు అయినా, దొంగతనం జరిగిన, సంఘటన ఏదైనా వెనువెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించి నేరం లేదా ప్రమాదం సంభవించడానికి గల కారణాలను పోలీసు అధికారి అంచనా వేసి త్వరితగతిన పరిష్కారం అందించే దిశగా ప్రణాళికల రూపొందించాలని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి. సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి రివార్డులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి సత్యనారాయణ , సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి-చల్లపల్లి:** మాజేరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుంచీ ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చల్లపల్లి విద్యుత్ శాఖ డీఈ పులి శివ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. బే ఎక్స్ టెన్షన్ పనుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**ప్రజాశక్తి-గన్నవరం:** బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో స్వామిత్వ పథకంపై బుధవారం గ్రామ ప్రజా ప్రతినిధులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సర్వే వల్ల భవిష్యత్తులో తమ ఆస్తులకు సంబంధించి బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు తొలగిపోతాయని, పంచాయితీ స్థాయిలో పన్నులు విధానంలో మెరుగుదల కూడా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపిటిసి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, గ్రామ ప్రముఖులు మొవ్వా వేణుగోపాల్ పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-కోడూరు:** కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నెట్వర్క్ 2 అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ అన్నారు. బుధవారం కోడూరులోని శ్రీ దానాశక్తి ఆర్యవైశ్య ప్రార్ధన మందిరంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని కోడూరు స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శైలేష్ పాల్గొని స్టేట్ బ్యాంక్ కస్టమర్లకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్బిఓ రీజినల్ మేనేజర్ ఎస్ సుబ్రహ్మణ్యం, కోడూరు బ్రాంచ్ మేనేజర్ జి సౌమ్యశ్రీ పాల్గొన్నారు.

## పాత ఎడ్లలంకలో టిడిపి బృందం పర్యటన

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** కృష్ణా నది వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింటున్న పాత ఎడ్ల లంక గ్రామానికి ప్రభుత్వం అండగా ఉంటుందని టిడిపి బృందం హామీ ఇచ్చింది. బుధవారం టిడిపి నాయకులు గ్రామంలో పర్యటించారు. టిడిపి సూచన మేరకు గ్రామానికి వెళ్లిన తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఆ పార్టీ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావులతో కలిసి గ్రామంలో నదిలో వరద తీవ్రతకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. గ్రామంలో ఉండాలంటేనే భయం కలుగుతోందని తమకు వేరే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్చూరీ దుర్గాప్రసాద్, ఘంటసాల రాజామోహన్రావు, కర్ర సుధాకర్, మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, కొల్లూరి వాసు, సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం : రాము

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. స్థానిక లయన్స్ సేవా భవనంలో మండల పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా వెనిగళ్ల నాగేశ్వరరావు, డైరెక్టర్లుగా నవాబు, చింతల సూర్యచంద్రరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన సహకార సంఘాల కమిటీలు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై ప్రత్యేక దష్టి పెట్టి వాటి పరిష్కారానికి అన్ని విధాలను కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి, వల్లపనేని వెంకటరావు, వల్లపనేని బాబురావు, పోలవరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తాడిశెట్టి నరేష్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-పామర్రు:** జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ జన్మదిన వేడుకలు పామర్రులో ఘనంగా జరిగాయి. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగా విచ్చేశారు. కూటమి పార్టీలలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా అభిమానుల మధ్య జన్మదిన కేకును ఎమ్మెల్యే వర్ల కట్ చేసి తాడిశెట్టి నరేష్‌కు తినిపించారు. పలువురు నాయకులు నరేష్ కు దుశ్యాలు వాళ్ళు కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, యార్డ్ చైర్మన్ జన్ను శోభన్‌బాబు, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్,కార్యదర్శి ఈడే నాని, పట్టణ పార్టీ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్, యార్డు మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, గుంపా గంగాధర్ పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు సత్కారం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** ఉత్తమ ఎంపిడిఓ సేవా పురస్కారం పొందిన గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎండి ఇమ్రాన్‌ను మండల విద్యాశాఖ ఘనంగా సత్కరించింది. ఎంఇఓ జగన్మోహనరావు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు ఎంపిడిఓ ఇమ్రాన్‌ను దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

## త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**ప్రజాశకి-చల్లపల్లి:** కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసేలా పని చేస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డ పీఏసీఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ నూతన అధ్యక్షులు మల్లుపెద్ది దుర్గామహేష్, త్రిసభ్య కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం సొమ్ము సకాలంలో చెల్లించకుండా తీవ్ర జాప్యం చేస్తే, రైతులకు ధాన్యం సొమ్ము 24 గంటల్లో చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నీటి సంఘాలను రద్దు చేస్తే, కూటమి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో రైతులకు అండగా నిలుస్తూ నీటి సంఘాలను పునరుద్దరించి ముంపు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, మాజీ ఎంపీపీ, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ మట్టా కోమలి, చల్లపల్లి, మేకావారిపాలెం సొసైటీల అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, గుత్తికొండ వంశీకష్ణ, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

I, **MATURI VENKATESWARA RAO**, S/o Late Muralidhara Rao, R/o Plot No. 89, M.E.Colony, Vijayawada-10, NTR Dist,AP, India, have lost my Original Expired **Passport No.K3635782** while shifting from Loyola Gardens 3rd Lane to the above address on 12-07-2022. If found, kindly contact me at **98857 29818.**

**PASSPORT MISSING**

I, **MATURI SRIDEVI**, W/o Venkateswara Rao, R/o Plot No.89, M.E.Colony, Vijayawada -10, NTR Dist, A.P, India, have lost my Original Expired **Passport No. J5069380** on 12-07-2022 while shifting from Loyola Gardens 3rd Lane, Vijayawada, to the above address. If found, kindly contact me at **98490 50980.**

**In the Court of the 1st Addl Civil Judge (Junior Division) at Vijayawada**
**O.S.No. 61/2023**

Between:
Ch. Shanmukha Srinivas - Plaintiff
and
Yalamanchili Sekhar Babu - Defendant

Defendant:
Yalamanchili Sekhar Babu, S/o. Bhaskara Rao, Hindu, aged 50 years, R/o. D.No. 5-44/3, 2nd floor, Opp. Raj Kamal Model Residency, Back side Narayana School, Kanuru Village, Vijayawada-520007.

పై నెంబరు దావాను వాది, ప్రతివాది (యలమంచిలి శేఖర్ బాబు) పై ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి పబ్లికేషన్ ద్వారా సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 18-09-2025నకు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం గం. 10.30 ని॥లకు ప్రతివాది స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేని యెడల దావా మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.

"శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం"
ఇట్లు
**నిమ్మగడ్డ దుర్గా ప్రసాద్**
వాది తరుపు న్యాయవాది
సూర్యారావుపేట, విజయవాడ-2.
వాయిదా తేది: 18-09-2025

**CHANGE OF NAME**

I, **MAMTA MOHANBHAI PUROHIT, W/o. MAHENDRA KUMAR PUROHIT (old name)** residing at D.No.27-4-23, Tadanki Vari Street, Governorpet, Vijayawada, NTR District, Andhra Pradesh-520002. My Name has been changed to **MAMTA PUROHIT, W/o. MAHENDRA KUMAR PUROHIT (New name)**. Here after my name is known as **MAMTA PUROHIT, W/o. MAHENDRA KUMAR PUROHIT**.

**CHANGE OF NAME**

I, **RAJESH JAIN (old name)** residing at D.No.60-9-10, Flat No.507, GEV Radha Madhav Apartment, Siddhartha Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh-520010. My Name has been changed to **RAJENDRA KUMAR (New name)**. Here after my name is known as **RAJENDRA KUMAR**.

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

నా క్లయింటు మూల్పూరు వెంకటలక్ష్మి ప్రసాద్ S/o రాధాకృష్ణమూర్తి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... గన్నవరం మండలం కేసరపల్లి గ్రామపరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 251/3బిలో 50 సెంట్లు, 251/4బి లో 50 సెంట్లుగా వున్న గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో మూల్పూరు వెంకట లక్ష్మి ప్రసాద్ S/o రాధాకృష్ణమూర్తి పేరుతో రిజిస్టర్ కాబడిన మొత్తం ఒక ఎకరం పొలము సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 5429/2016, 10/8/25 డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం బైక్‌లో పెట్టుకొని కేసరపల్లి గ్రామంలోని సెంటర్‌కు వెళుతున్నప్పుడు పోయినది. అది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ల కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
ఉప్పు సతీ సక్కుబాయి, **BA, BL**
న్యాయవాది, గన్నవరం,
సెల్ నెం.**8977570254**
ఎం.వి.ఎల్ ప్రసాద్,
కేసరపల్లి, గన్నవరం మండలం,
సెల్ నెం.**6300506275**,

**నోటీసు**
**మహారాజశ్రీ గౌరవ జిల్లా జడ్జి వారి కోర్టులో**
**TR OP 18/2024**

పోతుకూచి దుర్గాప్రసాద్ ..... పిటిషనర్
వర్సెస్
పోతుకూచి శ్యామసుందరి అండ్ అదర్స్
... రెస్పాండెంట్లు

*To*
**R4)** భాగి వెంకట సుబ్బలక్ష్మి
W/o ఆంజనేయ శాస్త్రి
నివాసం డోర్ నెంబర్ : 16-2-39,
లక్ష్మణరావు వీధి, విజయవాడ.

కోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రకారం 04-09-2025 న ఉదయం 10.30గంటల మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయను లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడుమని తెలియ జేయడమైనది

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**
**ఒంగోలు**
**తేది : 18-08-2025** ఇట్లు
**దేగల రాజేంద్రప్రసాద్**
పిటిషనర్ తరపు న్యాయవాది ఒంగోలు
సెల్ నెంబర్ **9000866106**

**మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A.147/22 A.S.22/18 O.S. 107/2011**

**Between:**
Geddam Nookamma ...Petitioner / Appellant
**And:**
Tamarana Vyaparayya and others ...Respondents

To
**5.** Bathula Srinivasa Reddy, S/o. Venkata Reddy, Hindu, aged 58 years, R/o. D.No. 2-145, Veerapanenigudem, Gannavaram, Krishna District.
**6.** Bathula Pichi Reddy, S/o. Srinivasa Reddy, Hindu, aged 8 years, Minor being Represented by guardian/father Sri Bathula Srinivasa Reddy, R/o. D.No. 2-145, Veerapanenigudem, Gannavaram, Krishna District.

మిమ్ములను పైనెంబరు అపీలలో పార్టీలుగా చేర్చు విషయమై ఆలస్యమైనందున పిటిషను దాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఆక్షేపణలున్న **తేది 29-8-25న ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి కోర్టు వార్కి మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

**K.APPALA NAIDU**
Advocate,
Narsipatnam.
Narsipatnam
Dt. 20-8-2025

## విజయవాడ ఇంద్రజాలికుడికి అమెరికన్ మెర్లిన్ అవార్డు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

విజయవాడకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాలికుడు డాక్టర్ గుగాంపుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన అమెరికన్ మెర్లిన్ అవార్డు రెండవసారి లభించింది. ఈ నెల 7న తేదీన అమెరికా లాస్ వెగాస్‌లో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో ఆయన ప్రతిష్టాత్మక మెర్లిన్ అవార్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దేశవిదేశాల నుండి ఈ అవార్డుకి 37 మంది అంతర్జాతీయ ఇంద్రజాలికులు ఎంపిక కాబడ్డారని అన్నారు. మరొక అంతర్జాతీయ ఇంద్రజాలికులు తెలుగు వారైన విశాఖపట్నానికి చెందిన బి.ఎస్ రెడ్డితో మ్యాజిక్‌లో అత్యున్నత పురస్కారమైన అమెరికన్ మెర్లిన్ అవార్డును తీసుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ మెజీషియన్ సొసైటీ చైర్మన్ టోనీ హసీని నుండి ఈ పురస్కారాన్ని స్వీకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మెర్లిన్ అవార్డును రెండవ సారి అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన మెర్లిన్ అవార్డును ఆస్కార్ ఆఫ్ మేజిక్‌గా పిలుస్తారని గుగాంపు పేర్కొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా క్రెడిట్ ఔట్ రీచ్ క్యాంప్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

కడప రీజియన్ ఆధ్వర్యంలో కండ్ల కుంట బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవసాయ మెగా క్రెడిట్ ఔట్ రీచ్ క్యాంప్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కడప రీజియన్ హెడ్ ఇ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు సేవలను అందించడంలో ముందు ఉంటుందని అన్నారు. జననీ సురక్ష క్యాంప్ లో ఖాతాదారుల వద్ద నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. క్రెడిట్ కాంపెయిన్ సందర్భంగా ఎస్.హెచ్.జీ., గ్రూపులు, సి కె సి సి రుణ గ్రహీతలకు రుణాలు మంజూరుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ హెడ్. అశోక్ కుమార్., చీఫ్ మేనేజర్ బి. కె.ప్రసాద్ పాల్గొన్నారు.

## యూరేకా ఎంటర్‌టైన్‌మెంట్ క్లబ్ ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ**

విజయవాడ వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎఐ అండ్ ఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో యూరేకా ఎంటర్‌టైన్‌మెంట్ క్లబ్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా గాయకుడు, రిద్దమ్ బ్యాండ్ వ్యవస్థాపకుడు సుబాష్ ఎలిసాల పాల్గొని కళల శక్తి, సంగీతంలోని భావనలు, యువతలో ఉన్న అపార ప్రతిభపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అనంతరం ఆయన ప్రత్యేక సంగీత ప్రదర్శన సింగింగ్ కన్సర్ట్‌తో సభను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ.చిట్టా అమర్ సుధీర్, ట్రెజరర్ కాజా రాఘవయ్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, ఏఐఎంఎల్ హెచ్‌డి వి.నవ్య శ్రీ పాల్గొన్నారు.

## తీర గ్రామాల్లో అధికారుల పర్యటన

**ప్రజాశక్తి-కంచికచర్ల**

ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదికి వరద రావటంతో మండలంలోని తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఎగువ నుంచి మంగళవారం 4 లక్షల క్యూసెక్కుల వరద చేరుతుంది. దీంతో మండలంలోని కునికినపాడు, మున్నలూరు, చెవిటికల్లు, గని ఆత్కూరు, కొత్తపేట గ్రామాలు పరిధిలో తీర గ్రామాల్లో మంగళవారం అధికారులు పర్యటించారు. ఏటి ఒడ్డున పంట పొలాల్లో వేలాది పెట్టింది. లంక గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. తహశీల్దార్ పిహెచ్ నలశింహారావు, ఎంపిడిఒ లక్ష్మి కుమారి అధికారులతో కలిసి తీర గ్రామాల్లో పర్యటించారు.

# లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శం

### సిపిఎం నాయకులు బి.ఆర్.తులసీరావు, డివి కృష్ణ

**ప్రజాశక్తి - తిరువూరు**

నిబద్ధతగా, నీతి, నిజాయితీగా ఉంటూ కడవరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన మాచిబోయిన లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శమైందని సిపిఎం రాష్ట్ర నాయకులు బి. ఆర్.తులసీరావు కొనియాడారు. తిరువూరు షాదిఖానాలో సిపిఎం సీనియర్ కార్యకర్త లక్ష్మీనారాయణ సంతాప సభ మేకల నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ముందుగా లక్ష్మీ నారాయణ చిత్ర పటానికి సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. అనంతరం తులసీరావు మాట్లాడుతూ.. బిజెపి వినాశ పాలన నుండి దేశాన్ని కాపాడుకునేందుకు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ రాజకీయ నిబద్ధత నేటి రాజకీయాల్లో లేదని తెలిపారు. ఒక పార్టీలో గెలిచిన ప్రజా ప్రతినిదులు మరొక పార్టీ (అధికారపార్టీ) లోకి వెళ్ళి తమ వ్యాపారులను అభివ ద్ధి చేసుకుంటున్నారని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటీ శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు షేక్ నాగుల మీరా, సీనియర్ సిటిజన్ పసుపులేటి వెంకయ్య, సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డిలు లక్ష్మీ నారాయణ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎస్.కుమారి, జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర, లక్ష్మీనారాయణ కుమార్తెలు, సిపిఎం సభ్యులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

## రవికిరణ్‌కు ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు

**ప్రజాశక్తి- నందిగామ**

విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో జిల్లా నుండి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ కేటగిరిలో నందిగామ ఏరియా హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.రవి కిరణ్ అవార్డు అందుకున్నారు. నందిగామ ఏరియా హాస్పిటల్ నందిగామకు ఈ అవార్డు రావడం పట్ల హాస్పిటల్ సూపరింటెండెంట్ కె వివిఎస్ సత్యనారాయణ,. డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావులు రవి కిరణ్‌ను బుధవారం అభినందించారు.

## నిరుద్యోగులకు అమెజాన్ ఉపాధి అవకాశాలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

రానున్న పండగ సీజన్‌లో లక్షలాది మంది వినియోగదారులకు సేవలు అందించేందుకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పిస్తున్నట్లు అమెజాన్ ఆపరేషన్స్ ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్ తెలిపారు. నగరంలోని అమెజాన్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అమెజాన్ ఇండియా తన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లు, సార్ట్ సెంటర్లు, లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్‌ల కార్యకలాపాల నెట్‌వర్క్‌లో ఉపాధి అవకాశాలను సృష్టించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 400పైగా నగరాల్లో ప్రత్యక్ష, పరోక్ష పని అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా అమెజాన్ తన నెట్‌వర్క్‌లో వేలాది మంది మహిళా సహచరులతోపాటు, 2 వేల కంటే ఎక్కువ దివ్యాంగులకు అవకాశాలను సృష్టించిందని తెలిపారు. ఇప్పటికే ఈ కొత్త అసోసియేట్‌లుగా ఎక్కువ మందిని చేర్చుకుందనీ సంస్థ ఆపరేషన్స్ ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్ పేర్కొన్నారు.

## 'సోలార్ రూఫ్ టాప్'పై అవగాహన : బోండా

**ప్రజాశక్తి-విజయవాడ**

సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ (సిఒ) సిబ్బందితో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి, 'ఎల్విన్ ఎనర్జీ సంస్థ" ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం"పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు తెలియజేసి ప్రతి ఒక్కరి సొంత ఇంటి రూఫ్ టాప్ మీద సోలార్ పలకలు అమర్చే విధంగా పథకాన్ని కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సిబ్బంది ప్రజలకు వివరించాలి అని తెలిపారు. ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్తును ఉత్పత్తి అందిచాలన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున డ్వాక్రా ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, ఎలక్ట్రిక్ సిబ్బంది, ఎడిలు, ఎ.ఇలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోలార్ పవర్ను పెట్టుకున్న వారికి రూపాయి పెట్టుబడి కూడా లేకుండా ఉచితంగా అందిస్తున్నామని, తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ కార్యాలయంలో లో ఈ ప్రక్రియ కు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## పింఛన్లలో కోతలు విధించొద్దు : వైసిపి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

వివిధ రకాల కారణాలను సాకుగా చూపుతూ వికలాంగుల పింఛన్లపై కోత విధించడం సరికాదని జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, వికలాంగుల విభాగ అధ్యక్షులు పూర్ణ కంటి బాబురావు తెలిపారు. వైసిపి కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కోతలకు సిద్ధమైందన్నారు. సామాజిక పింఛన్ లబ్ధిదారులు జాబితాలో నుంచి అర్హులను తొలగించడం దారుణమన్నారు. అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాశక్తి- నందిగామ**

నందిగామ మండలం చందాపురం గ్రామానికి చెందిన రాచమల్లు నాగేశ్వరరావు గుండెపోటు సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయనకు వైద్య సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.2,50,000 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. ఈ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో నాగేశ్వరరావుకు అందజేశారు.

## గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5ను ఆవిష్కరించిన సామ్‌సంగ్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్ గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ కె. శ్రీనివాసన్ తెలిపారు . నగరంలోని శాంసంగ్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్, తన ఉన్నత స్థాయి పనితీరుతో, రూపొందించారని అన్నారు. రక్షణ, ప్రజాభద్రత, లాజిస్టిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ, రిటైల్, సేవలు వంటి డిమాండ్ ఉన్న, కఠినమైన రంగాల అవసరాలను తీరుస్తుంది అని తెలిపారు. గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ధర రూ.49,999 నుండి ప్రారంభం అవుతుంది.అని తెలిపారు. వివరాలకు శాంసంగ్ స్టోర్ నందు గానీ లేదా అన్ని ఎలెక్ట్రానిక్ షోరూం నందు కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.

## నిరంతర శ్రమే వ్యాపార సూత్రం - వ్యాపారవేత్త రాజ్యలక్ష్మి

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ**

నిరంతర శ్రమ, నిబద్ధత, అంకితభావం వ్యాపారంలో విజయానికి కీలకసూత్రాలని ప్రముఖ వ్యాపారవేత్త టి.హేమవతి రాజ్యలక్ష్మి అన్నారు. కెబిఎన్ కళాశాల పిజి డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఎంబిఎ విద్యార్థులకు బుధవారం మీట్ ద సిఇఒ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ యుక్తితో కూడిన పని లక్షణాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేష్, మేనేజ్మెంట్ విభాగాధిపతి రవికిరణ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు. ఎంబిఎ అధ్యాపకురాలు స్వప్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

పట్టణంలోని స్థానిక 27వ వార్డు సత్యనారాయణపురంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రధాన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పంటల సాగుపై కలెక్టర్ సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ధాన్యం సేకరణపై సన్నాహక సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుండే పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లాలో రైతులు ప్రస్తుతం వరి నాట్లు వేశారని, వరి కోతలు కోసి నవంబర్ మొదటి వారానికి పంట చేతికి వస్తుందన్నారు. ఆ సమయానికి రైతు సేవా కేంద్రాలు, మిల్లర్లు, గోనె సంచులు, రవాణా చేసే వాహనాలు అన్ని కూడా సంసిద్ధంగా ఉండాలన్నారు. గత సంవత్సరం లో జరిగిన విధంగా రైతులకు ఈ సారి ఇబ్బందులు మళ్లీ పునరావతం కారాదన్నారు. గత ఏడాది అంచనా వేసిన దానికంటే కొద్ది సమయంలోనే అధికంగా ఉత్పత్తి రావడం, వరద నీరు వలన కొంత ఇబ్బంది కలిగిందన్నారు. వాటన్నిటిని దష్టిలో పెట్టుకొని ధాన్యం సేకరణకు చాలా కట్టుదిట్టంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని మిల్లర్లతో సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణకు సహకరించాలని కోరాలన్నారు. ఎఫ్‌సిఐ గోదాములో కూడా ధాన్యం నిల్వలు ఉంచుకునేందుకు ముందుగానే అనుమతులు పొందాలన్నారు. ధాన్యం రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చుకునేందుకు ముందుగానే వాహన యజమానులతో సమావేశం నిర్వహించాలని, ఆ వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రతినిధులు, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు సిబ్బంది ముందుగా సమావేశమై ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డిఎస్ఒ మోహన్‌బాబు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్‌రావు, జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా రవాణా అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాణుకుమాడు పిఎసిఎస్ అధ్యక్షునిగా రాజేష్

**ప్రజాశక్తి-ఉంగుటూరు:** మండలంలోని పాణుకుమాడు పిఎసిఎస్‌కు నూతన పాలకవర్గం అధ్యక్షులుగా సుంకర రాజేష్, పర్సన్‌లుగా పడమట అర్జున్‌రావు కడవకొల్లు వసంతరావులను నియమిస్తూ నియామకం పత్రాలను బుధవారం తేలప్రోలు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఎం.వి ప్రశాంత్ అందజేశారు. అనంతరం పిఎసిఎస్ సీఈవో రాఘవ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సంఘ సభ్యులకు 2022- 23, 2023- 24 సంవత్సరములకు సంబంధించిన డివిడెంట్‌లను 322 మంది సభ్యులకు గాను రూ.6,93,563 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకులు కాసర్నేని రాజా, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర,

మండల వ్యవసాయ శాఖ అధికారి గద్దె రమేష్, నాయకులు పోతినేని రామకష్ణ, గుత్తా పూర్ణచంద్రరావు, వడ్లమూడి సుబ్బారావు పాల్గొన్నారు.

## విక్టర్‌బాబుకు సన్మానం

**ప్రజాశక్తి-గన్నవరం:** జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకున్న గన్నవరానికి చెందిన ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబును ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు పంచాయతీ కార్యాలయంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో ఎం.ఈ.ఎఫ్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు, ఎంఈఎఫ్ నియోజక ఇన్చార్జి ఏసుబాబు, పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.ఎలీషా దేవ సహాయం, పీడీ వెంకటేశ్వరరావు, రాబర్ట్ జాన్సన్, లాం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతులు నానో యూరియా వాడాలి

**ప్రజాశక్తి-గన్నవరం:** ముస్తాబాద్ గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. సునీల్ మాట్లాడుతూ... గుళికలో రూపంలో ఉన్న ఘన యూరియా కొరత ఉన్న దృష్ట్యా, రైతు సోదరులు నానో యూరియా ను పంటలకు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఒక ఎకరాకు అర లీటరు నానో యూరియాను పిచికారి చేయాలని చెప్పారు. తరువాత ముస్తాబాద్ రైతు సేవ కేంద్రంలో రైతులకు, జిల్లా వనరుల కేంద్రం, కష్ణాజిల్లా వారు ప్రధానమంత్రి రాష్ట్రీయ కషి వికాస్ యోజన, ఖరీఫ్, 2025 క్రింద రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఎ జ్యోతి రమణి, జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ కే శ్రీనివాసరావు, జిల్లా వనరుల ఎఓ పద్మజ పాల్గొన్నారు.

## దేవస్థానం అభివృద్ధికి కృషి : ఆలపాటి

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్:** మచిలీపట్నం పరాస్ పేట సువర్చలా సమేత ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ పాలకవర్గం నూతన చైర్మన్ ఆలపాటి రమేష్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దేవస్థానానికి విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం నూతనంగా ఎంపికైన పాలకమండలి సభ్యులను అభినందించారు. తదుపరి జరిగిన ప్రమాణ స్వీకార సభకు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ అధ్యక్షత వహించారు. ఆలయ కార్యనిర్వహణాధకారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు సభ్యులు చే ప్రమాణం చేయించారు. నూతన సభ్యులు ఐలా శివ నాగేశ్వరరావు, విశ్వనాథపల్లి నాగరాజు, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కోస్తా మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి : ఎస్‌పి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే విగ్రహాలకు, చలువ పందిళ్లకు ఊరేగింపు, ఇతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. గణేష్ ఉత్సవాల కోసం మండపం ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఉత్సవ కమిటీ సంబంధిత పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ/గ్రామ పంచాయతీ నుండి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతి పత్రంలో సూచించిన నిబంధనలను తప్పక పాటించాలన్నారు.

## మట్టి ఖర్చులకు సాయం

**ప్రజాశక్తి-మోపిదేవి:** మండల పరిధిలోని కోసూరువారిపాలెం సహకార సంఘం సభ్యుడైన మెరకనపల్లి పంచాయతీలోని శీలంవారిగూడెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ కృష్ణ మరణించారు. దీంతో మృతుని మట్టి ఖర్చులు నిమిత్తం పిఎసిఎస్ సహకారంతో కృష్ణ కుమార్తె కొక్కిలిగడ్డ బసవనాగులుకు పది వేల రూపాయలను చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వన్నెంరెడ్డి నాగరాజు, త్రిసభ్య కమిటీ సభ్యులు బడే నాగ బసవయ్య, యక్కటి రామాంజనేయులు, యక్కటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# 25న కార్మిక, ఉద్యోగ సదస్సును విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారావు

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్:** కార్మికులు, ఉద్యోగులు ముందున్న సవాళ్ళు, వాటికి పరిష్కారాలపై చర్చించేందుకు ఈ నెల 25వ తేదీ సోమవారం మచిలీపట్నం శుభం కల్యాణ మండపంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా కార్మిక ఉద్యమ నిర్మాత కె.మధుసూదన్‌రావు స్మారక ఉపన్యాసంలో సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు కె.హేమలత పాల్గొంటారని తెలిపారు. స్థానిక గొడుగుపేట సిఐటియు కార్యాలయంలో మచిలీపట్నం మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సెప్టెంబర్ 13, 14 తేదీలలో మచిలీపట్నంలో జరగనున్న సిఐటియు 12వ జిల్లా మహాసభలు విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా ప్రజా ఆరోగ్య వేదిక కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రావి శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎల్‌ఐసి జోనల్ సంయుక్త కార్యదర్శి జి కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాదల వెంకటేశ్వరరావు,

మాట్లాడుతున్న నరసింహారావు

కోశాధికారిగా బూర సుబ్రమణ్యం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరావు, ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు టి చంద్రపాల్, జిల్లా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అంగత రమాదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో విద్యాసాగర్‌కు స్వాగతం

**ప్రజాశక్తి-గన్నవరం:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డివి రమణ ఎన్నికై తొలిసారిగా వచ్చిన వారికి గన్నవరం విమానాశ్రయంలో బుధవారం ఘన స్వాగతం లభించింది.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి పి రమేష్, ట్రెజరర్ సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణ, వైస్ ప్రెసిడెంట్ రామకష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజు బాబు, జాయింట్ సెక్రెటరీ విశ్వనాథ్ , జాయింట్ సెక్రెటరీ (ఉమెన్) శివలీల, విజయవాడ నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి నజీరుద్దీన్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఎఐతో ఉద్యోగావకాశాలు : సుంకర

**ప్రజాశక్తి-ఉంగుటూరు:** బ్రెయినో విజన్ సంస్థల తో అనుసంధానం జరగడం వల్ల ఎఐతో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మాం అన్నారు. మండలంలోని ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న కృత్రిమ మేధస్సు (ఎ ఐ) సాధికాలపై నిర్వహించిన వర్క్ షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా రాంబ్రహం మాట్లాడుతూ ఈ మూడురోజులు జరిగిన వర్క్ షాప్ మీకు మీ భవిష్యత్తు కు ఉపయోగ పడే అనేక సాంకేతిక నైపుణ్యాలను పెంచే అంశాలు వివరించారని వాటిని మననం చేసుకుంటూ కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవిఎస్ఎస్ వి ప్రసాద్, వర్క్ షాప్ నిర్వాహకులు డాక్టర్ కెపిఎన్ వి.సత్యశ్రీ, డాక్టర్ ఎస్ ఎం రాయ్ చౌదరి కోఆర్డినేటర్ డాక్టర్ బివి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులు పరిశీలన

**ప్రజాశక్తి-కోడూరు:** కృష్ణానదిలో ప్రవహిస్తున్న వరద నేపథ్యంలో ఉల్లిపాలెం సమీపంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కృష్ణానది కరకట్ట రక్షణ పనులను బుధవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉల్లిపాలెం అవుట్ పాల్స్ స్లూయిజ్ కు ఎగువ ప్రక్క ఒక చోట,దిగువప్రక్క రెండు చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి బాదులు పాతి, తడికెలు, పట్టాలు అడ్డం పెట్టి ఇసుక మూటలు వేస్తున్నట్లు ఇరిగేషన్ డిఈఈ బి బి ఎస్ గణపతి బుద్ధప్రసాద్ కు వివరించారు.

విశ్వనాథపల్లి, పిట్టల్లంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం, ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద నుంచి వరద నీరు డ్రైనేజీల ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు డిఈఈ తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధతి తగ్గేంతవరకు అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పూత బోయిన సీతారత్న సాయిబాబు, మార్కెటింగ్ యాడ్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షులు శివాజీ, వినోద్ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్‌సి వదంతులపై వివరణ ఇవ్వాలి : యుటిఎఫ్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న డీఎస్సీ నియామకాలలో ముందుగా మెరిట్ లిస్టను విడుదల చేసి దానిలో రిజర్వేషన్ల వారీగా సెలక్షన్ లిస్ట్ లను విడుదల చేయడం ఆనవాయితీ అని యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి కనకారావు పేర్కొన్నారు. ప్రస్తుతం దానికి భిన్నంగా వివిధ రకాల సోషల్ మీడియాలో ప్రభుత్వం వారు ఇస్తున్నట్లుగా వస్తున్న వార్తల ప్రకారం మెరిట్ లిస్ట్ విడుదల చేయకుండా నేరుగా సెలెక్ట్ అయిన అభ్యర్థులకు మెసేజ్ ల రూపంలో వెళ్తాయని తెలియజేస్తున్నారని దీనివలన భవిష్యత్తులో టీచర్స్ ప్రమోషన్ టైం లో డీఎస్సీ ర్యాంక్ మరియు రోస్టర్ పాయింట్లు చాలా కీలకం ఇది గమనించి గతంలో మాదిరిగానే డీఎస్సీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ ప్రక్రియలు త్వరితగతిన సకాలంలో పూర్తిచేసి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు.

## గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5ను ఆవిష్కరించిన సామ్‌సంగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్ గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ కె. శ్రీనివాసన్ తెలిపారు . నగరంలోని శాంసంగ్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్, తన ఉన్నత స్థాయి పనితీరుతో, రూపొందించారని అన్నారు. రక్షణ, ప్రజాభద్రత, లాజిస్టిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ, రిటైల్, సేవలు వంటి డిమాండ్ ఉన్న, కఠినమైన రంగాల అవసరాలను తీరుస్తుంది అని తెలిపారు. గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ధర రూ.49,999 నుండి ప్రారంభం అవుతుంది.అని తెలిపారు. వివరాలకు శాంసంగ్ స్టోర్ నందు గానీ లేదా అన్ని ఎలెక్ట్రానిక్ షోరూం నందు కూడా తెలుసుకోవచ్చని తెలిపారు.

## సరిహద్దు ప్రాంతాల్లో ఉచిత బస్సు అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆడపడుచులకు అందడంలేదని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సి హెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి అన్నారు. బుధవారం పట్టణంలోని డివిఆర్ నగర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నుండి 10 కిలోమీటర్లు దూరంలో ఉన్న సరిహద్దు గ్రామీణ ప్రాంతాలకు స్త్రీ శక్తి పథకం అమలు చేయకపోవడం దారుణమని, ప్రభుత్వం పునరాలోచించి రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు స్త్రీ శక్తి పథకం అమలు అయ్యేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ కమిటీ నాయకులు కోట కష్ట, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, డి భాస్కర్ పాల్గొన్నారు.

## నిరుపేద బాలికకు సైకిల్ వితరణ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ

పేదలకు సహాయ పడాలన్నదే కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. కళ్ళే లలిత ట్రస్ట్ ప్రతి నెల పేదలకు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో నిరు పేద కుటుంబానికి చెందిన ఓ తండ్రి తన కుమార్తె చదువు అవసరతల కోసం సైకిల్ కావాలని ట్రస్ట్ డైరెక్టర్ సీతామహలక్ష్మి హరీష్ దంపతుల దష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ట్రస్ట్ అధ్యక్షుడు నాగేశ్వరరావు బుధవారం సింగ్‌నగర్‌లో కళ్ళే లలిత ట్రస్ట్ కార్యాలయంలో సదరు వ్యక్తి కుటుంబానికి సైకిల్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు జయదుర్గా, మేఘవాణి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో బోధనా పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష, ఎల్ఎఫ్ఈ సంస్థ సంయుక్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో విద్యను మెరుగుపరచడం, కొత్త బోధనాభ్యసన పద్ధతులను ప్రవేశపెట్టే లక్ష్యంతో విస్తతస్థాయిలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ నేపథ్యంలో లీడర్ షిప్ ఫర్ ఈక్విటీ సంస్థ నుండి కన్సల్టెంట్ అహోనాక్షన్, జిల్లా కోఆర్డినేటర్ ఎన్.రమేష్‌లు రెడ్డిగూడెం కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిస్థితులు, ఉపాధ్యాయులకు శిక్షణ అనంతరం నిరంతర సహాయం అందించేందుకు అవసరమైన అవరోధాలను అర్థం చేసుకోవడానికి సంబంధించిన అన్ని అంశాలను తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని కెజిబివి పాఠశాలల సందర్శనలలో గుర్తించిన ఉత్తమ పద్ధతులను ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికాభివద్ధి అధికారిణి బి.విశ్వభారతి, ప్రిన్సిపల్ ఎం.శ్యామల, పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

కొండపల్లిలో సెప్టెంబర్ 13, 14 తేదీల్లో జరిగే సిఐటియు 12వ ఎన్టీఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఆందోళనలు, పోరాటాలు చేస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె బుజ్జెమ్మ, మధ్యాహ్న భోజన

ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె రాజేశ్వరి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు డి ఉషా, ఉపాధ్యక్షురాలు కె సునీత, తోపుడు బండ్ల వర్కర్స్ యూనియన్ నాయకులు జి రమణమ్మ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి సురేష్ , ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ డి ఆర్ బి శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ ఆర్ చంటి, సిపిసి కంపెనీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ పి కాంతారావు, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు

ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తిరువూరు శాటిలైట్ ఆఫీస్ ఎదుట బుధవారం మధ్యాహ్నం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎఓఐ) ఆధ్వర్యంలో బుధవారం ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ రూ. 25 లక్షలకు పెంచాలని, మెడి క్లెయిమ్ ఏజెంట్లు అందరికీ ఇవ్వాలని, సంక్షేమనిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా ఎఓఐ రాష్ట్ర కోశాధికారి పంతంగి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఓఐ తిరువూరు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గూడెల్లి రాఘవరావు, పామర్తి అంకులు, కోశాధికారి ఎం.నాగమణి, పాల్గొన్నారు.

## ప్రజాశక్తి వార్తకు స్పందన

- రామన్నపేట రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి- నందిగామ

ప్రజాశక్తిలో ఇటీవల "రహదారి గుంతలు పూడ్చండి మహాప్రభో" కథనానికి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి ఎట్టకేలకు స్పందించారు. నందిగామ పట్టణ పరిధిలో రామన్నపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని సౌమ్య అధికారుల మేరకు మరమ్మత్తు పనులను బుధవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ ,కామ బాబురావు ,అచ్చి చిన్న బాబు, ఇంజనీరింగ్ సెక్రటరీ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకు కృషి

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నందిగామలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ.. ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నారాయణ పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా

ప్రజాశక్తి-మైలవరం

నారాయణ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తల్లికి వందనం డబ్బులు రాలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం స్థానిక నారాయణ పాఠశాల వద్ద ధర్నా చేశారు. నారాయణ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వల్లే తాము నష్టపోయామని, విద్యార్థులకు సంబంధించి డేటాను సక్రమంగా నమోదు చేయలేదని తెలిపారు. న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పాఠశాల ఏజీఎం హరీష్ బసవరాజు, ఎంఈఓ బాలు.. విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు జరిపారు. ఈ నెల 25వ తేదీలోపు అర్హులందరికీ తల్లికి వందనం డబ్బులు పడకపోతే ఆ నగదును పాఠశాలకు చెల్లించే ఫీజులో మినహాయించుకోవాలని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## నాగేశ్వరరావుకు మెరిట్ సర్టిఫికెట్ అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు చేతుల మీదుగా జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావుకు బుధవారం మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## పునరావాస కేంద్రాలకు తరలింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు కష్టమ్మ పొంగిపొర్లుతున్న సందర్భంగా రావిరాల గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. జగ్గయ్యపేట మండల ఎంపీడీవో జి నితిన్, ఎమ్మార్వో మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బంది 24 గంటలు అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ రావిరాల గ్రామస్తులను ఎగువ ప్రాంతాలను తరలిస్తున్నారు. బుధవారం మొత్తం 24 కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించారు.

# బుడమేరులో అడ్డంకులు తొలగించాలి

ప్రజాశక్తి-విజయవాడ

బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యాటనలో భాగంగా కష్ణలంక, ఇన్నర్ రింగ్ రోడ్డు రామవరప్పాడు బుడమేరు వంతెన, 33 తూములు, గుణదల గేటు, భరతమాత కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుడమేరు లో తీస్తున్న పూడికలలో భాగం గా భరతమాత కాలనీలో లాంగ్ ప్రొక్లైమర్ తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి, బుడమేరు కాలువ చిట్టచివరి వరకు ఎటువంటి అడ్డంకులు లేకుండా, నీటి

ప్రవాహం ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రిడ్జ్ ల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగిస్తున్న పని తీరును పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు డ్రోన్‌తో బుడమేరు ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

ప్రజాశక్తి- నందిగామ

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జ్యోతి బస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభ నందిగామ సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ మహా సభకు దాసవరపు సైదా అధ్యక్షత వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జ్యోతి బస్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. సి హెచ్ సుప్రజ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం.య నిరంతరం

మున్సిపల్ వర్కర్ యూనియన్ పని చేస్తుందన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా దాసవరపు సైదా, కార్యదర్శిగా సలికేటి నరేష్, గౌరవ అధ్యక్షులుగా కె.గోపాల్, కోశాధికారిగా కోండ్రు రాజారావు, ఉపాధ్యక్షురాలుగా పుట్ట మాణిక్యం, కమిటీ సభ్యులుగా చంద్ర, రుత్తమ్మ, బేబీ, నాగరాజు, ప్రసాదు,నతానేలు ఎన్నుకోవడం జరిగింది.

## నిమ్రాలో ఎఆర్‌టి వైద్య సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం నిమ్రా వైద్య కళాశాలలో ఎపిశాక్స్ ఆధ్వర్యంలో ఎఆర్‌టి వైద్యసేవలు ప్రారంభించినట్లు నిమ్రా వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామల, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి శివరంజన్, పాత ప్రభుత్వాసుపత్రి ఎఆర్‌టి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ గౌతం అంబేద్కర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం నిమ్రా వైద్య కళాశాలలో బుధవారం విజయవాడ ఎపి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, పాత ప్రభుత్వాసుపత్రి ఏఆర్టీసెంటర్ ఆధ్వర్యాన ఏఆర్టీ వైద్యసేవలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ సోకిన వారికి ఇక్కడ ఉచితంగా ఏఆర్టీ వైద్యసేవలు అందించటం జరుగుతుందని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షేర్ ఇండియా నుంచి జాన్ వెస్లీ, ఏఆర్టీసెంటర్ కౌన్సిలర్ కె వరప్రసాద్, డాటా మేనేజర్ బత్తుల విజయ, నిమ్రా వైద్యకళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర : డిపిఒ

**ప్రజాశక్తి-పామర్రు:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఈనెల 23న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లోపరిధిలో నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిని జె. అరుణ ఆదేశించారు. ఈ మేరకు ఆమె పామర్రు ఎండిఓ కార్యాలయంలో పంచాయతీ కార్య దర్శులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా మురుగునీటి కాలువల పరిశుభ్రత, నీటినిల్వల నియంత్రణ, వెక్టార్ నియంత్రణ చర్యలు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని అరుణ ఆదేశించారు.

## 58 మందికి వైద్య సేవలు

**ప్రజాశక్తి-మొవ్వ:** మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు బాలసౌరి, పామర్రు నియోజకవర్గం శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సౌజన్యంతో అడ్వాన్స్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ మొబైల్ వాహనం మొవ్వ మండలం పి హెచ్ సి పరిధి లోగల కూచిపూడి ఆరోగ్య ఉప కేంద్రం నందు క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ బస్సు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ రాజేశ్వరి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మెహనాజ్ రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం బాలచంద్ర, ఎక్స్రే టెక్నీషియన్ ఎం ప్రభాకర్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ జి రంజిత్ కుమార్ మొదలైన వారు పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ నుండి వచ్చిన మమెమోగ్రఫీ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఎక్స్రే బ్రెస్ట్ క్యాన్సర్ మొదలైన పరీక్షలు చేశారు. 58 మంది పేషెంట్లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు, సిహెచ్ఓ కే దివ్య, ఏఎన్ఎం జి సమిత పాల్గొన్నారు.

## కలుపు మొక్కలను నివారించాలి

**ప్రజాశక్తి-చల్లపల్లి:** మండల పరిధిలోని యార్లగడ్డ, వెలివోలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వరి పంటలో యాజమాన్యం పద్ధతులు కలుపు నివారణ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె. మురళి కష్ణ మాట్లాడుతూ వరి పంటలో సకాలంలోకలుపు నిర్మూలన చేయకపోతే చీడపీడల ఉద్ధతి పెరిగి, పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు దిగుబడును నికర ఆదాయం తగ్గుతుందన్నారు. నాట్లు వేసిన పొలంలోయూద నిర్మూలనకు ఎకరానికి సైహలోపాప్ బ్యూలెట్ 400 మిల్లీమీటర్లు, వెడల్పాకు కలుపు మొక్క నిర్మూలనకు 24డి. సోడియం సాల్ట్400 గ్రాములు చొప్పున, గడ్డి జాతి వెడల్పాకు మొక్కలు ఉన్నట్లయితే బిస్ సైరి బాక్ సోడియం 100 మిల్లీలీటర్లు ఎకరా చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని మొక్కలు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ అనిల్, సచిదేవ్,రైతులు పాల్గొన్నారు

## వికలాంగ పింఛన్లు రద్దు చేయొద్దు

**ప్రజాశక్తి-గుడివాడ:** రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్ తగ్గించాలని ప్రభుత్వం చూస్తుందని దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తం 34,097 మందికి దివ్యాంగుల పెన్షన్ ఇస్తున్నారని వీరిలో 3987 మందికి నోటీసులు ఇచ్చారన్నారు. పరిశీలన పేరుతో వికలాంగ పింఛన్లు రద్దు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పి రజిని, ఆర్ కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపులో గ్రామాలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** కృష్ణా నదికి వరద తీవ్రత పెరగడంతో ముంపు గ్రామాలలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికే పాత ఎడ్ల లంక గ్రామం పూర్తిగా వరద ముంపుకు గురికాక పులిగడ్డ పల్లెపాలెం వసుమట్ల రేగులంక దక్షిణ చిరువోలు లంక పంచాయతీ పరిధిలోని మేడిలంక అయ్యవారిపాలెం కనక వారి పాలెం గ్రామాలకు వరద నీరు ప్రవేశించే అవకాశం ఉంది. దీనితో అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాల్లో రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ అధికారులు పర్యటిస్తూ గ్రామస్తులను హెచ్చరిస్తున్నారు. తమకు సంబంధించిన పంటలు లంక భూముల్లో ఉంటే ఒడ్డుకు చేర్చుకోవాలని పశువులను కూడా మెరక ప్రాంతాల్లో ఉంచుకోవాలని హెచ్చరించడంతో పాటు వరద తీవ్రత పెరిగితే పునరవాస కేంద్రాలకు తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇప్పటికే మండలంలో ఎస్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉంది.

## ఎన్‌టిఆర్ స్టేడియానికి అవార్డు

**ప్రజాశక్తి-గుడివాడ:** కృష్ణాజిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమం స్టేడియంలో ఘనంగా నిర్వహించినందుకు ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో స్టేడియం కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌తో కలసి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ 41 సంవత్సరాల స్టేడియం చరిత్రలో ఉత్తమ అవార్డును పొందలేదన్నారు. నేటి స్టేడియం కమిటి జిల్లా స్థాయిలో 6వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినందుకు స్వాతంత్ర దినోత్సవం రోజును స్టేడియం కమిటికి ఉత్తమ అవార్డు రావడం జరిగిందన్నారు.

## వంగ, బంతి పంటల సందర్శన

**ప్రజాశక్తి-ఘంటసాల:** ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త, డా.వి.మంజు వాణి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కష్ణవేణి ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో వంగ మరియు బంతి పంటలను పరిశీలించడం జరిగింది. వంగ పూత మరియు కాపు దశలో ఉందని, వంగలో కాండం తొలుచు పురుగును మరియు రసం పీల్చే పురుగులను గమనించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి విఏఏ చక్రవర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## 25 నుంచి అథ్లెటిక్స్ పోటీలు

**ప్రజాశక్తి-గుడివాడ:** గుడివాడ నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 25, 26 తేదీలలో ఎన్‌టిఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌తో కలసి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 25,26వ తేదీలలో స్టేడియంలో అథ్లెటిక్ పోటీలు గుడివాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ప్రతి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాశక్తి-ఉంగుటూరు:** వాతావరణం లో వస్తున్న మార్పులు గమనించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేదానికి గ్రామస్తులు అందరూ సహకరించాలి అని డిప్యూటీ ఎంపిడిఓ వి ధిలీప్ కుమార్ అన్నారు. మండలం లోని ఆత్కూరు గ్రామంలో బుధవారం స్వచ్ఛ ఆత్కూరు ప్రజారోగ్య పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో బాగంగా "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివద్ధి శాఖ స్వచ్ఛ ఆత్కూరు " కరపత్రాలు పంపిణీ చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్య లను నిలువరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ భూతపాటి ఎస్తేరమ్మ, పంచాయతీ కార్యదర్శి జి అప్పారావు, ఆత్కూరు పి. హెచ్.సి సూపర్వైజర్ అంకూరి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు చేరకుండా జాగ్రత్తలు పాటించాలని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల్ అన్నారు. మండలంలోని వీరంకిలాకు కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడంకి మంటాడ వీరంకిలాకు కృష్ణాపురం లంకపల్లి ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో దోమలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం డాక్టర్ మెరుగు బాలాజీ, సూపర్వైజర్ కృష్ణమోహన్, లక్ష్మి పాల్గొన్నారు.

## పలువురికి ఉద్యోగోన్నతులు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగన్నతి బాధ్యతలు మరింత పెంచుతాయని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. కష్ణాజిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులకు పరిపాలన అధికారులుగా ఉద్యోగోన్నతులు కల్పించిన ఉత్తర్వులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక బుధవారం ఆమె ఛాంబర్ లో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కన్నమనాయుడు, ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆనంద్, ఎస్టాబ్లిష్మెంట్ పరిపాలనాదికారి తదితరులు ఉన్నారు. ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా తరపున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.రాము, టి వర ప్రసాద్ అభినందనలు తెలిపారు.

# సహకార సంఘాలు రైతులకు అండగా నిలవాలి

**ప్రజాశక్తి-చల్లపల్లి:** సహకార సంఘాలు రైతులకు అండగా నిలవాలని, త్రిసభ్య కమిటీ సభ్యులు పారదర్శకమైన పాలనతో వ్యవసాయ సహకార పరపతి సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించాలని అగ్నికుల క్షత్రియ చైర్మన్ చిలకలపూడి

పాపారావు, నియోజవర్గ యువనేత మండల వెంకట్రామ్, టిడిపి నేత బొబ్బ గోవర్ధనలు అన్నారు. చల్లపల్లి మండల వక్కలగడ్డ, కొత్త మాజేరు పిఏస్ సొసైటీల త్రీ మెన్ కమిటీ ల ప్రమాణ స్వీకారోత్సవాల కార్యక్రమలు బుధవారం జరిగాయి. వక్కలగడ్డ చైర్ పర్సన్‌గా మల్లు పెద్ది దుర్గా మహేష్, పర్సన్లుగా మట్ట రమేష్, బట్టు ప్రసాద్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ పాల్గొన్నారు. మాగిరి పిఏసిఎస్ సొసైటీ చైర్ పర్సన్‌గా తిరుమల శెట్టి బాల నాగేశ్వరరావు, పర్సన్లగా తిరుమల శెట్టి నాగరాజు శేఖర్,యార్లగడ్డ శ్రీరామచంద్రమూర్తి బాధ్యతలు స్వీకరించారు.

## రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-పామర్రు:**వర్షాల కారణంగా ముంపుకు గురైన పొలాలలో నీరు బయటకు తీసి ఎకరాకు పది కేజీల యూరియా మరియు 10 కేజీల పొటాష్ లను జల్లుకోవాలని పామర్రు మండల వ్యవసాయ అధికారిని వి.శివ నాగరాణి అన్నారు. మండల పరిధిలోని రాపర్ల, దగ్గుమిల్లి గ్రామాలలో రైతులతో కలిసి బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల్లో రసాయన పదార్థాల వినియోగాన్ని తగ్గించి శాస్త్రీయ విధానంలో సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ. స్వర్ణలత పలు రైతులు పాల్గొన్నారు.

## కరాటేలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-గుడివాడ:** ఇటీవల ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి సికోకాయ్ కరాటే సోర్ప్ అసోసియేషన్ నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లలో డా.కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్‌లు తెలిపారు. బుధవారం స్థానిక బైపాస్-రోడ్డులోని కెకెఆర్ గౌతమ్ స్కూల్‌లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చిన బి.చాతుర్య గోల్డ్ మెడల్, కె.ధాత్రిక గోల్డ్ మెడల్, ఎస్. కారుణ్య బ్రాంజ్ మెడల్, ఎస్.రిషత సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అనంతరం కోచ్ ఎస్.వెంకటేశ్వరరావును అభినందించారు.

## డిఎస్‌సి ఫలితాల్లో విద్యానికేతన్ ప్రభంజనం

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ఫలితాల్లో అవనిగడ్డకు చెందిన విద్యానికేతన్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సష్టించినట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి లంకమ్మ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీ శిక్షణలో అత్యుత్తమ కోచింగ్ సెంటర్‌గా గుర్తింపు పొంది గత డీఎస్సీ ఫలితాల్లోనూ అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యానికేతన్ డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఈసారి కూడా డీఎస్సీ పరీక్షల్లో తనకు తానే సాటి తమకు ఎవరు పోటీలేరు అనే స్థాయిలో నూతన ఉపాధ్యాయ లోకానికి మహోన్నతమైన ప్రతిభావంతులైన వారిని ఉపాధ్యాయులుగా అందించినట్లు లంకమ్మ ప్రసాద్ తెలిపారు.

## 22 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారు నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగానికి సంబంధించిన వివిధ పరీక్షలలో ఉత్తీర్ణులై, ఉద్యోగానికి అర్హత సాధించిన అభ్యర్థులందరు ఈ నెల 22 నుండి జరిగే సర్టిఫికెట్‌ల పరిశీలనకు హాజరు కావాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ నెల 22, 23 తేదీలలో కష్ణాజిల్లాకు సంబంధించిన అభ్యర్థులు,25,26 తేదీలలో ఎన్ టి ఆర్ జిల్లాకి ఎంపికైన వారు ఉదయం ఏడు గంటల కల్లా హాజరు కావాలన్నారు. మరింత సమాచారం కోసం 9398128969 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## బందరు కోట పిఏసిఎస్ చైర్మన్‌గా శ్రీనివాసరావు

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం బందరు కోట ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) త్రీసభ్య కమిటీ చైర్మన్‌గా బచ్చుల శ్రీనివాసరావు, సభ్యులుగా బడే వెంకటరమణ, బొడ్డు చిన్న వెంకటస్వామి లు బుధవారం పదవి స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బచ్చుల బోసు, మచిలీపట్నం టౌన్ ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కుమార్ మరియు శివగంగ పి ఏ సి ఎస్ అధ్యక్షులు పిప్పల వెంకట కాంతారావు (వెంకన్న) పాల్గొన్నారు.



## విజయవాడకు ఫ్లాగ్‌షిప్ టెక్ బీ ప్రోగ్రామ్ తెచ్చిన హెచ్‌సిఎల్ టెక్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్**

ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ తమ టెక్ బీ ఎర్లీ కెరీర్ ప్రోగ్రామ్‌ను విజయవాడలోని హైస్కూల్ గ్రాడ్యుయేట్స్‌కు అందివ్వడానికి టెక్నాలజీ పరిశ్రమలో కెరీర్స్‌ను రూపొందించే అవకాశం వారికి ఇవ్వడానికి ప్రణాళిక చేస్తోందని సంస్థ ఇన్‌ఛార్జ్ కె.సుభాష్ తెలిపారు. నగరంలోని హెచ్‌సిఎల్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెక్‌బి అనేది హైస్కూల్ గ్రాడ్యుయేట్స్ కోసం రూపొందించబడిన పరివర్తనాపరమైన కార్యక్రమమని అన్నారు. ఇది ఉన్నతమైన విద్యను పొందడానికి ప్రత్యక్షమైన టెక్నాలజీ శిక్షణను మిశ్రమం చేసే మోడల్‌ను నేర్చుకుంటూనే విలక్షణమైన సంపాదనను అందిస్తోందని తెలిపారు. ఈ ప్రోగ్రాం విద్యార్థులకు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను విద్యార్థులకు అందచేస్తుందన్నారు. విద్యాపరమైన పురోగతిని కొనసాగించడానికి వారికి వీలు కల్పిస్తుందని, టెక్నాలజీలో అంతర్జాతీయ కెరీర్స్ కోసం పునాదిని వేస్తుందని తెలిపారు.

## యువ ఆంధ్ర కబడ్డీ టోర్నీ ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్-2025 పోటీలు ఘనంగా ప్రారంభమయ ్యాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కబడ్డీ వంటి స్వదేశీ ఆటలకు ప్రోత్సాహం అందించడం, యువ ప్రతిభను వెలికితీయడం ఈ ఛాంపియన్‌షిప్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. భవిష్యత్తులో తెలుగు కబడ్డీ లీగ్‌కు చేరే క్రీడాకారులకు ఇది ఒక మంచి వేదిక" అని అన్నారు. ఈ టోర్నీలో 8 జట్లు పోటీపడుతున్నాయని తెలిపారు.

## వీధి వ్యాపారులకు గుర్తింపుకార్డులు తప్పనిసరి

- ధ్యానచంద్ర ఆదేశం

**ప్రజాశక్తి-విజయవాడ**

నగర వ్యాప్తంగా గుర్తింపు కార్డులున్న వారే వీధి వ్యాపారం చేసుకోవడానికి అవకాశం ఉందని, ఇటువంటి పరిస్తితుల్లో సంబంధిత విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు వీధి వ్యాపారులందరికీ గుర్తింపు కార్డులివ్వాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ... వీధివిక్రయదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ నగరంలో వీధుల్లో వ్యాపారములు చేస్తున్న వీధి వ్యాపారస్తులందరు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్లను పొందాలని కోరారు. పట్టణంలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు సంక్షేమ అభివద్ధి కార్యదర్శిల ద్వారా సర్వేలో పాల్గొన్న ప్రతి వీధివిక్రయదారులు గుర్తింపు కార్డు వెండింగ్ సర్టిఫికెట్ పొందుటకు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయగలరని తెలిపారు. వీధి వ్యాపారస్తుల సర్వేలో పాల్గొని గుర్తింపు కార్డు కోసం రూ.200 రుసుము విజయవాడ నగరపాలక సంస్థ వారికీ చెల్లించవలెనని కమిషనర్ అన్నారు.

# ఇంద్రకీలాద్రి ఖ్యాతి పెరిగేలా దసరా ఉత్సవాలు

- దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి..

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ**

అధికారుల, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమిష్టిగా దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశం జమ్మి దొడ్డి కార్యాలయంలో జరిగింది. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయదశమి వేడుకలను సమిష్టిగా విజయవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ,దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్,పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, ఈవో శీనా నాయక్, ఆలయ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 11 రోజుల పాటు దసరా ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. సెప్టెంబర్ 29న మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని అన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రత్యేక శ్రద్ధతో దసరా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్‌బిఐ లైఫ్ నుంచి 'స్మార్ట్ షీల్డ్ ప్లస్ పాలసీ' ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ ప్రైవేట్ రంగ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా ఎస్‌బిఐ లైఫ్ స్మార్ట్ షీల్డ్ ప్లస్ పథకాన్ని ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండివిడ్యువల్, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సిసలైన రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం అని,. నేటి వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చే విధంగా ఇది రూపొందించబడిందని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనువుగా ఉండే విధంగా ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ షీల్డ్ ప్లస్ అనేది జీవితంలోని వివిధ దశల్లో పెరిగే బాధ్యతలకు తగ్గట్లుగా, సరళంగా, ప్రొటెక్షన్‌ను పెంచుకోగలిగే విధంగా ఉంటుందన్నారు. లెవెల్ కవర్, ఇన్‌క్రీజింగ్ కవర్, లెవెల్ కవర్ విత్ ఫ్యూచర్ ప్రూఫింగ్ బెనిఫిట్ అనే మూడు ఆప్షన్లలో ఇది లభిస్తుందని పేర్కొన్నారు.

## అమరావతి బాలోత్సవం బహుమతుల ప్రదానం

**విజయవాడ రూరల్** : అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో హైస్కూళ్ళలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బుధవారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలో రేడియంట్, షాఫీ, సరస్వతి విద్యా నికేతన్ హైస్కూళ్లలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో బాలోత్సవం సాంస్కతిక విభాగ కన్వీనర్ జి.వి.రంగారెడ్డి పాల్గొని విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు సుమారు దశాబ్ద కాలంగా అమరావతి బాలోత్సవం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన సంక్షిప్తంగా వివరించారు. ఈ విద్యాసంస్థల నుండి రానున్న బాలోత్సవం వార్షికోత్సవంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఆయా అంశాల్లో స్పోర్టివ్‌గా పోటీ పడాలని ఆకాంక్షించారు. ప్రతి అంశంలో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను బాలోత్సవం యాజమాన్యం అందించింది. అవుతు మధుసూదన్ రెడ్డి, అనూరాధ, ఎస్కె నూర్జహాన్, కే.ఎస్తేర్ (రేడియంట్), సాంబశివ రావు, దేవులపల్లి రవికుమార్, వేణుబాబు (షాఫీ), హనుమంతరావు (నాని), సరోజ, మేరీ రత్నకుమారి (సరస్వతి విద్యా నికేతన్) పాల్గొన్నారు.

## వరదలతో ఎటువంటి ప్రమాదం లేదు

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

**ప్రజాశక్తి-విజయవాడ**

వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ ప్రాంతం చివర గల రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ వద్ద లేదు రెగ్యులేటర్ వద్ద ఐమ్యూనిటీ సెక్రటరీలు మూడు షిఫ్ట్ లలో 24 గంటలు ఎప్పటికప్పుడు అక్కడున్న రీడింగ్ ని తమకు సమర్పిస్తున్నారని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కష్ణానది ప్రవాహం కానీ, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం కానీ అదుపులోనే ఉన్నాయని ఎటువంటి ప్రమాదం లేదని, అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల నివాస స్థలాల్లోకి నీరు చేరకుండా, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, ఇంతకుముందు 30 హెచ్‌పి సామర్థ్యం గల మోటర్ ను 120 హెచ్‌పి సామర్థ్యం వరకు పెంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. ఈ చర్యలు వరద హెచ్చరిక జారీ చేసిన దగ్గర నుండి ఏర్పాట్లు చేసుకున్నారని, వరద ముంపు ప్రాంతాల్లో ప్రతి చోట ఇటువంటి ఏర్పాట్లను చేసి ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకె ఫ్లడ్ రెస్పాన్స్ టీమ్లను 24 గంటలు, మూడు షిఫ్ట్ లో పెట్టుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని తెలిపారు.

# క్రీడల అభివృద్ధికి కృషి

- ఎపి శాప్ చైర్మన్ రవినాయుడు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్**

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందని ఎపి శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. గ్రామీణ పేద క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో యువ ఆంధ్ర ఛాంపియన్ షిప్ 2025 కబడ్డీ లీగ్‌ను ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్ 2025 కబడ్డీ లీగ్‌ను రవినాయుడు లాంఛనంగా ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కబడ్డీకి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. రాష్ట్రంలో కబడ్డీ బలోపేతానికి అన్ని

విధాలా కషి చేస్తున్నామని తెలిపారు. ఏడేళ్ల తర్వాత ప్రో కబడ్డీ లీగ్ ఏపీకి తిరిగిరావడం హర్షణీయం అన్నారు. ప్రస్తుత సీజన్‌లో 8 టీమ్‌లు పోటీపడుతున్నాయని తెలిపారు. ఈ పోటీల్లో అద్భుత ప్రతీభ కనబరించిన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ జట్టులకు ఎంపిక చేసి ప్రోత్సాహిస్తామన్నారు

## కన్నతల్లిని కడ తేర్చిన కొడుకు

**ప్రజాశక్తి-మైలవరం**

కన్న కొడుకే కాలయముడై కన్నతల్లిని కడ తేర్చిన సంఘటన బుధవారం మైలవరం మండలంలోని బాడవ గ్రామంలో జరిగింది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గర్నెపూడి సత్యనారాయణ, మహాలక్ష్మి (55) దంపతుల కుమారుడు రవి మద్యానికి బానిసై అనారోగ్యం పాలవడంతో మందులు వాడుతూ ఇంటి వద్ద ఉంటున్నాడు. రవి తల్లి, భార్య ఇద్దరు పొలం పనులకు వెళ్లి వచ్చారు. ఇంటి వద్ద రవి మద్యం తాగి ఉండటాన్ని గమనించి తల్లి మందలించింది. దీంతో కోపోద్రిక్తుడైన రవి సమీపంలో ఉన్నటువంటి రోకలిబండతో తల్లి మహాలక్ష్మి తలపై కొట్టాడు. రక్తపు మడుగులో మహాలక్ష్మి కుప్పకూలి పడిపోయింది. కోడలు చూసి చుట్టుపక్కల వారిని పిలిచి ఆటోలో మహాలక్ష్మిని మైలవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మహాలక్ష్మి మృతి చెందినట్లు బంధువులకు తెలిపారు. ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతురాలి భర్త సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.